# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

4- సుమెయోను మరియు అన్న

(SIMEON AND ANNA)



సమర్పించినవారు

# 4- సుమెయోను మరియు అన్న

## (SIMEON AND ANNA)



# 4- సుమెయోను మరియు అన్న (SIMEON AND ANNA)

*లూకా 2:21-40*

పిల్లలు దేవుడిచ్చు బహుమానమని బైబిలు తెలియజేయుచున్నది. ఆ కారణమునుబట్టి యోసేపు మరియలు బాలుడైన యేసును యెరూషలేము దేవాలయమునకు తీసుకొనివచ్చిరి. వారు ఆశిశువును దేవునికి సమర్పించి ఆ బాలుని దేవుని బిడ్డగా పెంచుటకు వాగ్దానము చేసిరి.

ఇది జరిగిన ఆ దినమున ఇద్దరు మంచి భక్తిపరులైనవారు ఆ దేవాలయములో ఉండిరి. వారెవరనగా సుమెయోను అను మనుష్యుడు మరియు అన్న అను స్త్రీ. వారిద్దరు బహు వృద్ధులుగా ఉండిరి. దేవుడు తన కుమారుడైన యేసును లోకరక్షకునిగా ఈలోకమునకు పంపబోవుచున్నాడన్న వాగ్దానమును వారిద్దరు విశ్వసించినవారు. మరియ దగ్గర ఉన్న ఈ శిశువు రక్షకుడని దేవుడు సుమెయోనుకు బయలు పరచెను. సుమెయోను మరియ దగ్గరనుండి శిశువును తన చేతులలోనికి తీసుకొని ఆశిశువు ప్రజలందరికొరకు చేయబోవుదానిని తెలియజేసెను. ఈ విషయమును కొంతమంది నమ్మిరి, కొంతమంది నమ్మలేదు. కాని ఎవరైతే యేసును నమ్మెదరో వారిని పరలోక రాజ్యములోనికి తీసుకొని వెళ్ళి శాశ్వతముగా తనతో కూడా వారిని ఉంచును. అన్న కూడా ఈ అదేవిషయాన్ని నమ్మి దాని ద్వారా ఎంతో సంతోషమును పొందుకున్నది.

ప్రార్థన

ప్రియమైన యేసు, ప్రజలందరికి నీవు మంచి స్నేహితుడవని మరి ముఖ్యము నీవు చిన్నబిడ్డలను బహుగా ప్రేమించితివని మేము తెలుసుకున్నాము. మాకొరకు శిలువపై మరణించేంతగా మమ్మును ప్రేమించావు. సుమెయోను మరియు అన్న వలే మేమును నిన్ను నమ్ముచున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 1:29 "ఇదిగో లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల."

1 యోహాను 1:7 "యేసు రక్తము ప్రతిపాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును."

# బైబిల్ లోని జీవులు

## కుక్క



బెబిల్ గ్రంథములో కుక్కలను గురించి అనేకసార్లు ప్రస్తావించబడినది. సుమెయోను మరియ అన్న అనువారు ఈ జంతువు మాదిరిగానే విశ్వాసముతోను, నమ్మకముతోను మరియు ఓపికతోను తమ ప్రభువు (యజమానుని) చిత్తమును నెరవేర్చుటకు సిద్ధముగా ఉండిరి.



యెషయా 25:9

ఆ సమయంలో ప్రజలు అంటారు, "ఇదిగో మన దేవుడు ఇక్కడ ఉన్నాడు. మనం కని పెట్టున్నవాడు ఈయనే. మనల్ని రక్షించటానికి ఈయన వచ్చాడు. మనం మన యెహోవా కోసం కని పెడుతున్నాం. అందుచేత యెహోవా మనలను రక్షించినప్పుడు మనం ఆనందించి, సంతోషంగా ఉందాం."



Translated by CLCI Bible College - Nidubrolu